క్లుప్తంగా

నిరసన



సిరిసిల్లటౌన్: ఇజ్రాయెల్ పాలస్తీనా, గాజాలపై చేస్తున్న దాడులను వామపక్షాల నేతలు ఖండించారు. సోమవారం సిరిసిల్లలో నిరసన చేపట్టి మాట్లాడారు. ఇజ్రాయెల్ అనవసరంగా అధిపత్యం చెలాయిస్తూ అమెరికా మద్దతుతో పాలస్తీనా, గాజాలపై యుద్ధం ప్రకటించిందన్నారు. ఐక్యరాజ్య సమితి స్పందించి యుద్ధం నిలువరించాలన్నారు. సీపీఐ నాయకుడు రవి, సీపీఐ ఎంఎల్ నాయకుడు దశరథం పాల్గొన్నారు.

వేములవాడలో ..

వేములవాడఅర్బన్: వేములవాడ నందికమాన్ వద్ద సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులు, సీపీఎం జెండాలతో నిరసన తెలిపారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి రమే శ్, ఎల్లారెడ్డి, విమల, అశోక్, నాగరాజు, రమణ, అరుణ్ కుమార్, తదితరులున్నారు.

ప్రతీ గ్రామంలో శ్రీకృష్ణుడి ఆలయం నిర్మించాలి

తంగళ్లపల్లి: యాదవులు అందరూ కలిసికట్టుగా ఉండాలని ప్రతీ గ్రామంలో శ్రీకృష్ణుడి మందిరం నిర్మాణానికి కృషిచేయాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మిరాల భాస్కర్‌యాదవ్ కోరారు. మండలంలోని పాపాయ్యపల్లెలో నిర్మిస్తున్న శ్రీకృష్ణ మందిరం పనులను సోమవారం పరిశీలించారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు జగ్గాని మల్లేశంయాదవ్, మండల అధ్యక్షుడు గోగు మల్లేశంయాదవ్, నాయకులు తిరుపతియాదవ్, అంజయ్యయాదవ్, రాములుయాదవ్, ఐలయ్య యాదవ్, లచ్చయ్యయాదవ్, కొమురయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఏఎంసీ పాలకవర్గానికి సన్మానం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని సోమవారం సన్మానించారు. స్థానిక అడ్వకేట్ పసుల కృష్ణ ఆధ్వర్యంలో సన్మానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు రాకుండా పనిచేయాలని సూచించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, డైరెక్టర్లు సూడిద రాజేందర్, తిరుపతిరెడ్డి, లక్ష్మారెడ్డి, గంట చిన్నలక్ష్మి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, రవీందర్, నారాయణరెడ్డి, బాలయ్య, గణపతి సత్యంరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లులపై విచారణ తుస్?

- 15 రోజులైనా చర్యలు శూన్యం
- రైతులకు న్యాయం జరిగేనా?



మర్రిపల్లిలో విచారణ చేపడుతున్న అధికారులు (ఫైల్)

వేములవాడరూరల్: వేములవాడ పట్టణ శివారులోని రైస్‌మిల్లులు, వాటితో కలుగుతున్న ఇబ్బందులపై విచారణ చేపట్టిన అధికారులు అక్కడితోనే ఆగిపోయినట్లు పలువురికి అనుమానాలు కలుగుతున్నాయి. అధికారులు విచారణ చేపట్టి 15 రోజులు గడుస్తున్నా ఒక్క చర్య కూడా తీసుకోకపోవడం ఈ అనుమానాలకు బలాన్నిస్తుంది. రైస్‌మిల్లులతో ఇబ్బందులు పడుతున్నామని చుట్టుపక్కల పొలాల రైతులు, సమీపంలోని వసతిగృహ విద్యార్థుల ఇబ్బందులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా.. అధికారులు విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. కలెక్టర్ ఆదేశాలతో మిల్లు నిర్మాణంపై దాదాపు ఐదు శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. అయితే 15 రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. విచారణతోనే అధికారులు ఆగి పోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రా జకీయ ఒత్తిళ్లు రావచ్చనే చర్చసాగుతోంది. ఈ నేపథ్యంలో మిల్లు యజమానులపై చర్యలకు వెనకాడుతున్నట్లు గ్రామాల్లో చర్చ జోరందుకుంది.

ముగిసిన శిక్షణ

బోయినపల్లి: మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో నిర్వహిస్తున్న గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది. గ్రామాల్లో చేతిపంపు మరమ్మతు, పంప్‌సెట్లు, పైపులైన్ల మరమ్మతు, తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ అభిషేక్‌రావు తెలిపారు. శిక్షణ పొందిన మంచినీటి సహాయకులకు సర్టిఫికెట్లు అందించినట్లు పేర్కొన్నారు.

ముస్తాబాద్: మండల పరిషత్‌లో మంచినీటి సరఫరా ఆపరేటర్లకు ఇచ్చిన శిక్షణ ముగిసింది. మిషన్ భగీరథ డీఈ రాము, ఏఈ హరిప్రియ, ఎంపీడీవో సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

ఎల్లారెడ్డిపేట: మండల పరిషత్ కార్యాలయంలో బోర్‌వెల్, నీటి సరఫరా, పైపులైన్ల మరమ్మతులపై ఎల్లారెడ్డిపేట ఉమ్మడి మండల గ్రామీణ మంచినీటి సహాయకులకు నిర్వహించిన శిక్షణ ముగియగా సర్టిఫికెట్లు అందజేశారు.

కార్యవర్గం ఎన్నిక

ముస్తాబాద్: బందనకల్ పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవాధ్యక్షుడిగా సురభి దశరథరావు, అధ్యక్షుడిగా సత్యనారాయణరావు, ఉపాధ్యక్షుడిగా రాజగోపాల్‌రావు, ప్రధానకార్యదర్శిగా రాధాకిషన్‌రావు, కోశాధికారిగా రాజేశ్వర్‌రావు, ప్రచా ర కార్యదర్శిగా పురుషోత్తంరావు ఎన్నికయ్యారు.



బతుకమ్మ అంటే ఇష్టం



ముస్తాబాద్: బతుకమ్మ పండగ మహిళలకు ఎంతో ఇష్టం. పల్లెల్లో ఇంటింటా జరుపుకునే బతుకమ్మ పండగ ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తారు. తెలంగాణ సంప్రదాయాలు, పల్లె ప్రజల కష్టసుఖాలు బతుకమ్మ ఆటతో ముడిపడివున్నాయి. సద్దుల బతుకమ్మ రోజు చిన్ననాటి స్నేహితులు అంతా కలుసుకునే అవకాశం ఉంటుంది. సద్దుల బతుకమ్మ రోజు అర్ధరాత్రి దాకా ఆడతాం.

– స్వప్న, ముస్తాబాద్

తెలంగాణ సంస్కృతికి ప్రతీక



ముస్తాబాద్: తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగ. ఏడాదికోసారి వచ్చే బతుకమ్మ ఆటపాటలతో పల్లెలు మురిసిపోతాయి. తంగెడు, గునుగు, చామంతులతో బతుకమ్మలను పేర్చి పల్లె పదాలతో ఆడి పాడే బతుకమ్మ పండగ అంటేనే ప్రతి మహిళకు ఎంతో ఇష్టం.

– గాయత్రి, ముస్తాబాద్

ఉత్సాహంగా ఆడతాం



ఇల్లంతకుంట : తెలంగాణ ఆడబిడ్డలు ఇష్టంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు తీరొక్క పూలతో బతకమ్మను అందంగా పేర్చి సంబురంగా ఆడుతాం. గునుగు, తంగేడుపూలు, బంతిపూలు తీసుకొచ్చి కట్టలు కడుతూ బతుకమ్మను పేర్చుతాం. రాత్రివరకు ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతాం.

– పుల్లూరి కవిత, రేపాక

శ్రీశాల క్షేత్రానికి బ్రహ్మోత్సవ శోభ

- రేపటినుంచి 19 వరకు ఉత్సవాలు
- ఈనెల 11న కల్యాణోత్సవం, 17న రథోత్సవం
- వేడుకలకు కార్మిక క్షేత్రం ముస్తాబు



ఆలయంలో స్వామివారు



ముస్తాబైన వేంకటేశ్వర స్వామి ఆలయం

సిరిసిల్లటౌన్: ఇది సిరిసిల్ల వెంకన్న క్షేత్ర ఆలయ ప్రాశస్త్యాన్ని తెలిపే స్తోత్రం. పూర్వకాలంలో తిరుపతి వెళ్లలేని భక్తులు ఇక్కడి ఆలయాన్ని సందర్శించి తిరుమల దర్శనం చేసుకుంటే వచ్చే పుణ్యాన్ని పొందేవారు. అందుకే ఇక్కడ కూడా దేవదేవుడికి పన్నెండు రోజుల పాటు వందల ఏళ్లుగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం నుంచి శ్రీశాల క్షేత్రంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక కథనం..

9 నుంచి 19 వరకు

కోరిన కోర్కెలు తీర్చే భక్తుల కొంగు బంగారంగా సిరిసిల్ల శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి క్షేత్రం వెలుగొందుతుంది. ఏటా జరిగే సప్తగిరీశుని ఆలయ బ్రహ్మోత్సవాల మాదిరిగానే ఇక్కడ నిర్వహిస్తారు. ఆశ్వీయుజ శుద్ధ సప్తమి నుంచి ఆశ్వీయుజ మాసం బహుళ విధియ వరకు ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఏటా సుమారు లక్షమందికి పైగా భక్తులు ఉత్సవాల్లో పాల్గొంటారు. ఈఏడాది అక్టోబర్ 9 నుంచి 19 వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి.

ఆలయ ప్రాశస్త్యం ఇదీ..

సుమారు 800 ఏళ్ల క్రితమే శ్రీశాల క్షేత్రంలో కేశవనాథుని ఆలయం నిర్మితమైందని పురాణాలు చెబుతున్నాయి. కాకతీయుల కాలంలో మొగలాయిలు హిందూ దేవాలయాలపై విధ్వంసాలు జరుపుతూ ఇక్కడి మూలవిరాట్టును పగులగొట్టారు. ఆ విగ్రహం ఇప్పటికీ ఆలయంలోని వాహనశాలలో భద్రంగా ఉంది. కొన్నేళ్లకు సిరిసిల్లను పాలిస్తున్న సర్‌దేశాయ్ చెన్నమనేని వంశస్తులు తుక్కారావు, మీనారావులకు స్వప్నంలో స్వామివారు కనిపించి మాండవ్య మహానది(మానేరు) ప్రాంతంలో బర్రెంకల చెట్టుకింద భూమిలో ఉన్న విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్టించాలని చెప్పారు. దేశాయ్‌లు ఆలయంలో విగ్రహం ప్రతిష్ఠింపజేసి వాహనాలు, పొన్నసేవ, రథాన్ని చేయించారు. అప్పటినుంచి సిరిసిల్లలో ఏళ్లుగా బహ్మోత్సవాలు జరుగుతున్నాయి. బర్రెంకల వృక్షంకింద స్వామి స్వయంభూగా ఉద్భవించడంతో ఈక్షేత్రం బర్రెంకల వెంకటేశ్వరస్వామి ఆలయంగా వర్ధిల్లుతోంది. తిరుమల తర్వాత మహిమగల దేవునిగా నిత్యం భక్తులు కొలుస్తారు. ఇక్కడి స్వామివారి రథం తెలంగాణ జిల్లాల్లోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో పెద్దదిగా పేరొందింది. తిరుమలేశుని సన్నిధిలో మాదిరిగానే ఇక్కడ సైతం స్వామి వారికి అన్నిరకాల వాహనాలు ఉండటం విశేషం.

బ్రహ్మోత్సవాల్లో వాహన సేవలు

వెంకన్న ఆలయంలో బుధవారం ఉదయం 9గంటలకు స్వపన తిరుమంజనం (పులికాపు)తో మొదలై అక్టోబర్ 19 రాత్రి ఏకాంతసేవతో ముగుస్తాయి. ఈ మేరకు ఆలయ కమిటీ, అధికారులు, అర్చకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈనెల ఉదయం 9గంటలకు పులికాపు, రాత్రి 7 గంటలకు పుణ్యాహవచనం, 10న అంకురారోపణం, ధ్వజారోహనం, అగ్నిప్రతిష్ఠ, శేషవాహనం, 11న స్వామివారి కల్యాణోత్సవం, హంసవాహనం, 12న సింహవాహనం, అశ్వవాహనం(దసరా)వేడుకలు, హోమం, 13న గరుధ వాహనం, కాళింగ మర్దనం, సదస్సు, హనుమంత వాహనం, 13న సూర్యవాహనం, రంగనాయక తిరుప్పోలం, చంద్రవాహనం, 15న ఆండాళమ్మ వారికి ఒడిబియ్యం, గజవాహనంపై శ్రీవారి ఊరేగింపు, 16న బలిహరణం, నిత్యహోమం, పొన్న రథంపై శ్రీవారి ఊరేగింపు(పొన్నవాహనం), 17న శ్రీవారి రథోత్సవం, రథంపై దర్శనం, అనంతరం తిరువీధుల్లో రథోత్సవం, అశ్వవాహనంపై దోపు కథ, 18న హోమం, చక్రతీర్థం, 19న నాగబలి, దేవతా ఉద్వాసన, గ్రామబలి, ఏకాంతసేవ కార్యక్రమాలు జరుగుతాయి.

ఏర్పాట్లు పూర్తి



బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తిచేశాం. భక్తులకు అన్ని వసతులు కల్పించాం. తిరుపతిలో జరిగే బ్రహ్మోత్సవాల మాదిరిగానే ఇక్కడ ఉత్సవాలు జరగడం ఆనవాయితీ. అన్నిశాఖల అధికారులు సహకరిస్తున్నారు. ఉత్సవాల రోజుల్లో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

–మారుతిరావు, ఆలయ ఈవో



చందుర్తి : మండలంలోని బండపల్లి గ్రామ శివారులోని ఆర్అండ్‌బీ రోడ్డు పక్కన వంగి ఉన్న చెట్లతో ప్రమాదం పొంచి ఉంది. ఈ రోడ్డుగుండా భారీ వృక్షం వంగిపోయి ఉండటంతో ఎప్పుడు కూలుతుందోనని వాహనదారులు, ప్రయాణికులు ఈ రోడ్డుపై భయం భయంగా ప్రయాణం సాగిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
శాంతయ్య, ఆర్అండ్‌బీ డీఈ సిరిసిల్ల ఫోన్ నంబర్: 9440818424

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

గల్ఫ్ కార్మికులకు అండగా ప్రభుత్వం

- దుబాయ్‌లో బతుకమ్మ, దసరా ఉత్సవాలు
- ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్



ఆది శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న ఈటీసీఏ దుబాయ్, టాడ్ అబుదాబి సంఘాల నాయకులు

వేములవాడ: గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని విప్ ఆది శ్రీనివాస్ భరోసా కల్పించారు. దుబాయ్‌లో గల్ఫ్ తెలంగాణ సంఘం(ఈటీసీఏ), స్పార్క్ మీడియా ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు, అబుదాబిలో టాడ్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా గల్ఫ్‌లో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ, విదేశాల్లో తెలంగాణ ప్రజలు ఎక్కడ ఉన్నా బాగుండాలని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ కార్మికులకు సీఎం రేవంత్‌రెడ్డి మాట నిలుపుకున్నారన్నారు. ఇందుకు గల్ఫ్ కార్మికుల పక్షాన తాను సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు చెప్పారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గల్ఫ్‌లో మరణిస్తే రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేకంగా ప్రజాభవన్‌లో ప్రవాసీ దివస్ నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ గురుకులంలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు సీట్లకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. గల్ఫ్ కార్మిక సమస్యలపై గత ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముందడుగు వేశామన్నారు.

పుష్పగుచ్ఛం అందజేత



బోయినపల్లి: కేంద్రమంత్రి బండి సంజయ్‌కి పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

బోయినపల్లి: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను జిల్లాలోని 13 మండలాల విశ్వకర్మ ఐక్య సంఘాల అధ్యక్షులతో కరీంనగర్‌లో మర్యాదపూర్వకంగా కలిసినట్లు జిల్లా విశ్వకర్మ ఐక్య సంఘం ఫోరం అధ్యక్షుడు ఉదారి నర్సింహాచారి సోమవారం తెలిపారు. ఆయా మండలాల్లో విశ్వకర్మ ఐక్య సంఘాలకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందించామని, దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఆయనవెంట విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



వేములవాడరూరల్: ఎదురుగట్లలో సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

వేములవాడరూరల్: వేములవాడకు నూలు డిపో మంజూరుపై హర్షం వ్యక్తంచేస్తూ పద్మశాలీ సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఎదురుగట్లలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, నాయకులు సోయినేని కరుణాకర్, మాజీ ఎంపీపీ వెంకటేశ్, అడ్డిక జైపాల్‌రెడ్డి, బొడ్డు రాములు, రొండి రాజు, వంగపల్లి మల్లేశం, బండ శ్రీనివాస్, ఎల్లయ్య, పరుశరాములు గంగాధర్, మల్లేశం, గంగారెడ్డి, రవీందర్ రెడ్డి, కనకయ్య, శ్రీనివాస్, సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: సిరిసిల్ల నేతన్నలకు మేలు చేకూరేలా యారన్ డిపో ఏర్పాటుకోసం ప్రభుత్వం జీవో విడుదల చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ మండల నాయకులు సోమవారం మండలకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, ఏఎంసీ వైస్‌చైర్మన్ నర్సింగం, నాయకులు మోర రాజు, మచ్చ శ్రీనివాస్, పెద్దూరి తిరుపతి, రాపెల్లి ఆనందం, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి



ముస్తాబాద్: చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

ముస్తాబాద్: సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో 25 మందికి రూ.11లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇక్కడ పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, బాల్‌రెడ్డి, రాజిరెడ్డి, తలారి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లటౌన్: సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మాజీ కౌన్సిలర్, బీఆర్‌ఎస్ నాయకుడు దార్ల సందీప్ పంపిణీ చేశారు. 34వ వార్డులోని ఆడెపు సాత్విక్ రూ.18వేలు, గాజుల లావణ్య రూ.13,500, సుద్దాల నాగలక్ష్మికి మంజూరైన రూ.11వేల విలువగల చెక్కులను అందించారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్, వెంకటాపూర్, పదిర, హరిదాస్‌నగర్, దుమాల, రాచర్ల బొప్పాపూర్, రాచర్లగొల్లపల్లి, ఎల్లారెడ్డిపేట 32 మందికి మంజూరైన రూ. 32.62 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య పంపిణీ చేశారు. ఇక్కడ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గుండాడి రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: ఓబులాపూర్‌లో పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. నాయకులు కొత్త రవి, అల్వాల లక్ష్మణ్, దేవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. తీపిరి నర్సయ్య రూ.13 వేలు, కముటం చంద్రశేఖర్ రూ.15వేలు, అన్నారం జనార్దన్‌కు మంజూరైన రూ.10వేల విలువైన చెక్కులు అందించారు.

కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు



సిరిసిల్లకల్చరల్: జిల్లా కోర్టు ప్రాంగణంలో సోమవారం సాయంత్రం మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. జిల్లా న్యాయమూర్తి ఎన్.ప్రేమలత, న్యాయవాదుల సంఘం ప్రతినిధులు దోర్నాల సంజీవరెడ్డి, తంగళ్లపల్లి వెంకటి, గుడ్ల కిషన్, నాగరాజుగౌడ్, ఆడెపు వేణు తదితరులు వేడుకల్లో సందడి చేశారు.



సిరిసిల్ల టౌన్: వెంకంపేటలో దుర్గామాత మండపంలో పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ



తంగళ్లపల్లి: కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

భార్య మృతిని తట్టుకోలేక..



జనార్దన్ (ఫైల్)

ఎల్లారెడ్డిపేట: భార్య మృతిని తట్టుకోలేక భర్త మృతిచెందిన ఘటన ఎల్లారెడ్డిపేటలో సోమవారం చోటుచేసుకుంది. మండలకేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు రేణికింది జనార్దన్ (80) భార్య సులోచన అనారోగ్యంతో ఐదు రోజులకింద మృతిచెందింది. ఎల్లారెడ్డిపేటలోని జెడ్పీ ఉన్నతపాఠశాలలో జనార్దన్ ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడిగా పనిచేశారు. కుటుంబ సభ్యులతో కరీంనగర్‌లో నివాసం ఉంటున్నారు. భార్య మృతితో మనోవేదనకు గురైన జనార్దన్ సోమవారం ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఐదురోజుల వ్యవధిలోనే భార్యభర్తలిద్దరూ మృతిచెందడంతో మండలకేంద్రంలో విషాదం అలుముకుంది. మృతుడికి ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, నాయకులు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

భక్తి శ్రద్ధలతో శరన్నవరాత్రులు

సిరిసిల్ల టౌన్/వేములవాడ/ ముస్తాబాద్/కోనరావుపేట/ తంగళ్లపల్లి/బోయినపల్లి/ ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట: దేవీ శరన్నవరాత్రోత్సవాలను జిల్లావ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం వివిధ రూపాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గామాత మండపాల్లో సామూహిక వ్రతాలు, ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. ప్రత్యేక పూజలతో పాటు హోమం నిర్వహించారు.



బోయినపల్లి: వెంకట్రావుపల్లిలో..



ముస్తాబాద్: గంభీరావుపేటలో కుంకుమపూజలో పాల్గొన్న మహిళలు



కోనరావుపేట: కొలనూర్‌లో భక్తుల పూజలు



ఇల్లంతకుంట: చండీహోమం నిర్వహిస్తున్న వేద పండితులు

పీడీఎస్ బియ్యం పట్టివేత

చందుర్తి: ఇళ్లలో నిలువ ఉన్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు జోగాపూర్‌లోని గంగిరెద్దుకాలనీలో సోమవారం పట్టుకున్నట్లు తెలిసింది. గంగిరెద్దులకాలనీలోని టేకుమల్ల మల్లవ్వ, టేకుమల్ల ఎల్లయ్య, బత్తుల సారవ్వ, టేకుమల్ల రాజవ్వ, టేకుమల్ల బాలయ్య ఇళ్లలో పీడీఎస్ బియ్యం నిలువ ఉన్నాయన్న సమాచారంతో చందుర్తి ఏఎస్సై బాపు ఆధ్వర్యంలో దాడిచేశారు. నిలువ ఉన్న 46 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు. పట్టుకున్న బియ్యాన్ని ఏఎస్సై బాపు ట్రాక్టర్‌లో బియ్యాన్ని చందుర్తి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పీడీఎస్ బియ్యం నిలువ ఉన్న ఇంటి యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిసింది.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
సిరిసిల్ల జిల్లా : 9951602934, 9010610963
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
సిరిసిల్ల : రఘు - 7331119957
వేములవాడ : నవీన్ - 7997958211
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899